సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 12 జనవరి 2025 పేజీలు 8

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



పందెంలో పాల్గొన్నా నేరమే..

నిబంధనల అమలు చేసేందుకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలు..

కలెక్టర్ డి.కే.బాలాజీ

2లో

# రాష్ట్రాన్ని ఆర్థికంగా వైసీపీ నష్టపరిచింది



### కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తుంది

### మంత్రి సత్య కుమార్ యాదవ్



**కంచికచర్ల జనవరి 11 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం ఆర్థికంగా చితికి పోయే చర్యలు తీసుకోవడం వల్ల రాష్ట్రం ఆర్థికంగా అధోగతి పాలైందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఉదయం పరిటాలలో పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాద్,స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలతో కలిసి పల్లె పండుగ, రెండు పశువులు, గొర్రెలు, మేకల షెడ్లు, సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇంటింటికి మంచినీళ్లు అందించేందుకు గత ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలలో 26 వేల కోట్లు అందించినప్పటికీ ఆ ప్రభుత్వం ప్రజలందరికీ మంచినీరు సౌకర్యం కల్పించడంలో విఫలం అయిందని విమర్శించారు. ఆ ప్రభుత్వం చేపట్టిన పనులు వలన రాష్ట్రం ఆర్థికంగా చిదిగిపోవటమే కాక తలసరి ఆదాయం కూడా పడిపోయింది అన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత అవన్నీ సరి చేస్తూ, సంపద సృష్టిస్తూ తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు ఏటా



2

## వడ్డె ఓబన్న పోరాటం.. భావితరాలకు స్ఫూర్తి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



వివరాలు 5లో



## పశు సంపద అభివృద్ధికి గోకులం షెడ్లు

వివరాలు 8లో

# మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన వైద్య పరికరాలతో నాణ్యమైన వైద్య సేవలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.2 కోట్ల విలువైన అల్ట్రాసౌండ్, సి ఆర్ మ్ ఆంత్రోస్కోపిక్ యూనిట్‌లను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన వైద్య పరికరాలను సమకూరుస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఆయన మచిలీపట్నం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రూ. 2 కోట్ల విలువైన అధునాతన అల్ట్రాసౌండ్, సిఆర్మ్ ఆంత్రోస్కోపిక్ యూనిట్‌లను ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి ప్రారంభించారు. వైద్య పరికరాల పనితీరును పరిశీలించి వైద్యఅధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)



# మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ఈ క్రమంలో ఆయన కొల్లు ఫౌండేషన్ ద్వారా ఆసుపత్రికి స్ట్రెచర్లను అందించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సౌకర్యార్థం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి దాదాపు రూ.2 కోట్ల విలువైన అధునాతన అల్ట్రాసౌండ్, సి ఆర్ మ్ ఆంత్రోస్కోపిక్ తదితర వైద్య పరికరాల యంత్రాలను మంజూరు చేసినందుకు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామ న్నారు. ఆయా వైద్య పరికరాలను నిర్వహించేందుకు అవసరమైన నిపుణులు, వైద్యులను ఏర్పాటు చేసేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. 2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని 350 పడకల నుంచి దాదాపు 500 పడకలకు అప్ గ్రేడ్ చేసి అవసరమైన సదుపాయాలతో ఆధునికరించామన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు ఆ రోజు పోరాటం చేసి నేడు దానిని సాధించుకున్నామన్నారు. వైద్య కళాశాల ఏర్పాటు ద్వారా అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారని, ఇక నుంచి మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేదన్నారు. సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే యూరాలజీ, న్యూరాలజీ, యూరో సర్జరీ వంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కీళ్ల మార్పిడి, కార్డియాలజీ వైద్య సేవలు సైతం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గతంలో చిన్నాపురం, తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటికి అదనంగా మరో రెండు నూతన పీహెచ్సీలను త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. పోలాటితిప్ప, కోన, పల్లెతుమ్మలపాలెం ప్రాంతాలలో ఒకటి, అదేవిధంగా సుల్తాన్ నగరం లేదా అరిసెపల్లి ప్రాంతంలో మరోక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రజల సౌకర్యార్థం అధునాతన వైద్య పరికరాలను సమకూరుస్తూ వస్తున్నామని, వాటిని జాగ్రత్తగా నిర్వహించాలని, అవసరమైన వారికి తప్పనిసరిగా వాటిని వినియోగించాలని వైద్యాధికారులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండి రామకృష్ణ, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ భానుమూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ నిరంజన్, రేడియోలోజిస్ట్ డాక్టర్ వినీల్, ఆర్థోపీడిషియన్లు డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ హరీష్, ఇతర వైద్యులు మాధురి, కళ్యాణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెల్లి సాంబశివరావు కుటుంబ సభ్యులను దేవినేని ఉమా పరామర్శ



**నందిగామ, జనవరి 11, మేజర్ న్యూస్:** పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు వడ్డేల్లి సాంబశివరావు కుటుంబ సభ్యులను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పరామర్శించారు. సాంబశివరావు సతీమణి సరోజినీ దేవి పరమపదించగా శనివారం రాత్రి వారి స్వగృహము నందు సరోజినీ దేవి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆర్థికంగా వైసీపీ నష్టపరిచింది





(మొదటిపేజీ తరువాయి)

మూడు సిలిండర్లు అలానే పింఛన్లు పెంపుదల, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం తదితర కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు ఒక్కొక్కటి వరుసగా చేపడుతుందని ఇది ప్రజలకు మేలు చేకూరే అంశమని అన్నారు. ఇంకా అన్న క్యాంటీన్లను ఏర్పరిచి పేద ప్రజల ఖాళీ కడుపులను నింపేందుకు అధికారంలోకి రాగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలుపరుస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల వైజాగ్ వచ్చినప్పుడు 2.08 కోట్లు వివిధ అభివృద్ధి పథకాలు కేటాయించారు. దీనివల్ల రెండు లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి అని తెలిపారు. పోలవరం, రైల్వే జోన్, ఔటర్ రింగ్ రోడ్, రాజధాని నిర్మాణం ఇలా ఎన్నో ప్రజా కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టి ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. అనేక పథకాలను చేపట్టినందున ప్రజలు ఈ పథకాలను ఉపయోగించుకొని ఉపాధి కల్పించుకోవాలన్నారు. పల్లె వెలుగు, గోకులం షెడ్లు కార్యక్రమం జిల్లాలో తొలిసారిగా పరిటాలలో ప్రారంభించడం జరిగిందని ఈ గ్రామంలోనే రెండు షెడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలానే సంక్రాంతి పండుగకు రాష్ట్రంలో రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టి ప్రజలు నడిచే విధంగా తీర్చిదిద్దామన్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చాలా గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని సత్య కుమార్ యాదవ్ అన్నారు. తంగిరాల సౌమ్య అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టినందున ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జిల్లా అధికార యంత్రాంగం, మండల, గ్రామాల అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు కూటమి నాయకులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదనం ఉట్టిపడేలా కలిసికట్టుగా సంక్రాంతి జరుపుకుందాం



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్



**ఉయ్యూరు, మేజర్ న్యూస్ :** ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ యాజమాన్యం (బాబు)వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గంగిరెద్దుల కోలాహలం, వరి కోత, రేగిపండ్లతో పిల్లలపై భోగిపండ్లు పోయడం ఇలా పలు కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగలలో సంక్రాంతి పండుగ కూడా ఒకటని, సంక్రాంతి పండగ అనేది మన సాంప్రదాయాల్ని, సాంస్కృతిని కాపాడుకునే పండుగని, అలాంటి పండుగ విశిష్టత పిల్లలకి తెలియపరిచే విధంగా ప్రతి సంవత్సరం ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వారు చాలా చక్కగా కోలాటం మరియు పండుగ జరుపుకునే విధానం పిల్లలకు నేర్పించడం ద్వారా మనం వారికి మంచి విద్య అందించడమే కాకుండా మన సాంప్రదాయాల్ని కూడా నేర్పిన వారమవుతామని, దానికి ప్రత్యేకంగా ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వారికి అభినందనలు తెలియజేస్తున్నానని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని... ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డి. కే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలో ఎక్కడా కోడి పందాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిందన్నారు. ఈ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కోడి పందాల నివారణకు హైకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో సంయుక్త తనిఖీల బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయి బృందంలో సంబందిత గ్రామ రెవిన్యూ అధికారి, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ కానిస్టేబుల్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉంటారని, మండలస్థాయి బృందంలో సంబందిత తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ఐ/ సిఐ), మండల పశుసంవర్ధక అధికారి/ పశువైద్యులు ఉంటారన్నారు. డివిజినల్ స్థాయి బృందంలో సంబంధిత రెవిన్యూ డివిజినల్ అధికారి, డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, డివిజినల్ పంచాయతీ అధికారి సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ బృందాలు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా పందెం బరులు ఏర్పాటుకాకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల మేరకు తహసీల్దార్లు, ఆర్డీవోలు వారి పరిధిలోని గ్రామ, మండల స్థాయి కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పందాలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాటుచేసి, తనిఖీలను ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందాలు జరుగు తున్నాయని సమాచారం వున్న యెడల సంబంధిత గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో వున్న సంయుక్త తనిఖీల బృందాలకు తెలియ చేయాలని కోరారు. డివిజన్ స్థాయి బృందాలు మొబైల్ నంబర్లు వివరాలను వెల్లడించారు. మచిలీపట్టణం 9849903962, గుడివాడ 9849903963, ఉయ్యూరు 9908662957, రెవిన్యూ డివిజినల్ అధికారులకు సమాచారం అందించవచ్చునని తెలిపారు. అదేవిధంగా డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ 94407 96405, 94407 96406, 94406 27051. పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ 949150 2474, 9440779647, 9491174564 సమాచారం అందించవచ్చునని, జిల్లాలో కోడి పందెములు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు గాను ఈనెల 11 నుండి 18వ తేదీ వరకు భారతీయ నాగరిక సురక్ష సంహిత, సెక్షన్ 163 అమలులో ఉంటుందని కలెక్టర్ డీకే బాలాజీ ఆ ప్రకటనలో తెలిపారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



పందెంలో పాల్గొన్నా
చట్టరీత్యా నేరమే
అవాంఛనీయ సంఘటనలు
జరగకుండా సంక్రాంతి
నందిగామ డివిజన్ ఏసీపీ
అల్లు బాలగంగాధర్ తిలక్

**నందిగామ, జనవరి 11, మేజర్ న్యూస్:** కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నందిగామ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అల్లు బాలగంగాధర్ తిలక్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివిజన్ పరిధి లో ఎక్కడా కోడి పందాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిం దన్నారు. ఈ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో ఎక్కడా పందెం బరులు ఏర్పాటుకాకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, అ ధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పందాలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాటుచేసి, తనిఖీలను ముమ్మరం చేయాలని ఏసిపి ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందాలు జరుగు తున్నాయని సమాచారం వున్న యెడల సం బంధిత గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో పోలీసు అధికారులకు సమాచారం అందించవచ్చునని తెలిపారు. కోడి పందెములు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు గాను ఈనెల 11 నుండి 18వ తేదీ వరకు భారతీయ నాగరిక సురక్ష సంహిత, సెక్షన్ 163 అమలులో ఉంటుందని ఏసిపి తిలక్ ప్రకటనలో తెలిపారు.

# కోడిపందెపు బరులు ధ్వంసం



రెడ్డిగూడెంలో...

**రెడ్డిగూడెం జనవరి 11, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా రెడ్డిగూడెం మండలంలో కోడిపందాలు నిర్వహించేందుకు బరులు సిద్ధం చేస్తు న్నారన్న సమాచారం తెలుసుకున్న రెడ్డిగూడెం ఎస్ఐ బి. మోహనరావు శనివా రం సాయంత్రం తన సిబ్బందితో కలిసి బరులను ధ్వంసం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని, కోడిపందాల ముసుగులో జూదాలు నిర్వహిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై మోహన్ రావు నిర్వాహకులను హెచ్చరించారు.



జి. కొండూరు మండలంలో...

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి. కొండూరు మండలంలోని కోడూరు శివారులో రహదారి పక్కన ఏర్పాటు చేసిన కోడిపందాల బరులను రెవెన్యూ అధికారులు ధ్వంసం చేశారు. సంక్రాంతికి కోడిపందాలు జూదం ఆడేందుకు బరులు సిద్ధం చేస్తున్నారని సమాచారంతో రెవిన్యూ అధికారులు అక్కడికి చేరుకొని ధ్వంసం చేశారు.ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# కోడి పందాలు, జూదం నిర్వహిస్తే చర్యలు తప్పవు

**మొవ్వ (జనవరి 11) మేజర్ న్యూస్:** కోడిపందాలు, పేకాట, గుండాట, చిత్తులాట వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని కూచిపూడి ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. శనివారం సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కోడిపందాలు పేకాట గుండాట చిత్తులాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించరాదని మైక్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్రాంతి పండుగను సాంప్రదాయ క్రీడలతో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని సూచించారు. ఇప్పటికే సత్ప్రవర్తన నిమిత్తం కొంతమందిని స్థానిక తహసిల్దారు వద్ద బైం డోవర్ చేసేమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించేందుకు స్థలాలు ఇచ్చిన వారిపై కూడా బైండవర్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.




# జల మార్గాల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అంతర్గత జలమార్గాల సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్ప నకు కృషి జరగాల్సి ఉందని పలువురు వక్తలు అభిప్రా యపడ్డారు. ఇన్ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండి యా ఆధ్వర్యంలో ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఐడబ్ల్యుడీసీ) రెండవ అపెక్స్ మీట్ నిర్వహించారు. ఈ సదస్సులో నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమా ర్గాల మంత్రిత్వ శాఖ అధికారులు, వాటర్ వేస్ అథారిటీ అధికా రులు పాల్గొన్నారు. జల మార్గాలు అభివృద్ధికి తీసుకో వలసిన పలు విధానపరమైన నిర్ణయాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ జలమార్గాల వెంట మౌలిక సదుపాయాలను పెంచడానికి ప్రధాన అంశాలను ప్రస్తావిం చారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రూ. 50,000 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడులను రానున్నాయన్నారు.

ఈ విషయంలో, 21 అంతర్గత జలమార్గ రాష్ట్రాలలో రూ.1400 కోట్ల కంటే ఎక్కువ విలువైన కొత్త కార్యక్రమాల శ్రేణిని ప్రకటించారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కి జలమార్గాలు అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యల గురించి విన్నవించినట్లు తెలిపారు. రివర్‌రైన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ స్కీమ్ రూపంలో ఐ డబ్ల్యు డీసీ వద్ద మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, నదీతీర పర్యావరణ వ్యవస్థతో పాటు వాణిజ్యం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, నైపుణ్యం పెంపుదల శిక్షణలు అందించడం ద్వారా తీర ప్రాంత ప్రజల సామాజిక-ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరచడం కోసం ఒక ప్రధాన విధాన కార్యక్రమం రూపొందించబడిందని చెప్పారు. జాతీయ జలమార్గాల ఒడ్డున నివసించే ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరిచే ప్రయత్నంలో కమ్యూనిటీల నదికి సంబంధించిన సంప్రదాయ పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేయడం లక్ష్యంగా పలు నిర్ణయాలు ప్రకటించారు.

సౌలభ్యం, వినోదం, షాపింగ్ మరిన్నింటి కోసం

## ఏకీకృత గమ్యస్థానం వి యాప్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నేటి వేగవంతమైన ప్రపంచంలో సౌకర్యవం తమైన కనెక్టివిటీ, సరసమైన వినోద ఎంపికలను జీవితం కోరుతుంది. వి యొక్క వన్ స్టాప్ షాప్ ప్లాట్‌ఫామ్ అయిన వి యాప్, ఇవన్నీ సాధ్యం చేయడానికి ఇక్కడ ఉంది. ఇది కేవలం ఒక యాప్ కంటే ఎక్కువ. ఇది వి ఖాతాను నిర్వహించడంలో సహాయపడటమే కాకుండా చెల్లింపులు, వినోదం, ఇ-కామర్స్ కోసం ఏకీకృత పరిష్కారంగా నిలుస్తుంది. వి యాప్ కేవలం టెలికాం సేవల గురించి మాత్రమే కాదు.. ఇది మీ జీవితాన్ని సరళీకృతం చేయడం గురించి, ఆధునిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన పరిష్కారం.

## కృత్తివెన్ను ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఈశ్వర్‌కు మాతృ వియోగం



**కృత్తివెన్ను జనవరి 11 మేజర్ న్యూస్ :** కృత్తివెన్ను ప్రెస్ క్లబ్ కార్యదర్శి సీనియర్ పాత్రికేయుడు కడ పాల ఈశ్వర్ తల్లి వీర రాఘవమ్మ శని వారం తెల్లవారు జామున మునిపెడ గ్రామంలోని స్వగృ హంలో మరణించారు. కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, మునిపెడ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు దాసరి ఆదినారాయణ, కూనసాని నారాయణస్వామి, పిన్నెంటి గణేష్ మండలంలోని పలువురు నాయకులు అధికారులతో పాటు కృత్తివెన్ను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కూనసాని వెంకటేశ్వరరావు, కన్నమోహన్, బంటుమిల్లి మండల విలేకరులు వీర రాఘవమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. అనంతరం ఈశ్వర్‌కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యములో...

## మండల స్థాయి ముగ్గుల పోటీ



**వత్సవాయి,జనవరి 11, మేజర్ న్యూస్ :** మండలంలో లింగాల గ్రామంలో శివాలయం వద్ద జనవరి 13న భోగి రోజు ముగ్గుల పోటీలు జరుగుతాయని జయప్రద ట్రస్ట్ వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఎవరి రంగులు వారే తెచ్చుకోగలరని పోటీలో గెలిచిన వారికి మొదటి బహుమతి 16 వేల రూపాయల విలువగల వాషింగ్ మెషిన్, రెండవ బహుమతి 8 వేల రూపాయల విలువగల గ్రైండర్, మూడవ బహుమతి 4 వేల రూపాయల విలువగల ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్, ముగ్గులకి కన్సలేషన్ బహుమతి వెయ్యి రూపాయల నగదు ఇవ్వబడునని పోటీల్లో పాల్గొనే ప్రతి మహిళలకు బహు మతులు ఇవ్వబడునని అన్నారు. మహిళలకు మెహందీ కార్యక్రమము కూడ ఉండును.సాయంత్రం 5 గం.లకు చిన్న పిల్లలకు భోగి పండ్ల కార్యక్రమం జరుగునని వారు తెలిపారు. పోటీల్లో పాల్గొన దలచినవారు తమపేరును నమోదు చేయించుకోగలరు.వివరములకు 9849857276 సమయం:- మధ్యాహ్నం 2 గం.నుండి 3.30 గం.ల వరకు జరుగునని తెలిపారు.

## గీతా మందిరంలో వైభవముగా కూడారై మహోత్సవం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గీతా మం దిరంలో కూడారై మహోత్సవాన్ని వై భవంగా నిర్వహిం చారు. ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా శనివారం గోదాదేవి అమ్మవారికి వేకువ జామునే పంచామృ తలతో అభిషేకాలు జరగగా, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారికి కూడారై మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 108 ఇత్తడి గంగాళ్ళలతో క్షీరాన్నం (పాయసం) సమర్పించి గోదాదేవి అమ్మవా రికి విశేష పూజలు అర్చనలు జరిపారు. అర్చక స్వామి దీవి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామాలతో సువర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు భక్తులకు మంత్రపుష్పంతో పాటు తీర్థ ప్రసాదములు అందజేశారు.



## 137 గోకులాలకు రూ.2.87 కోట్లు మంజూరు

### గోకులాల నిర్మాణంతో చిన్న, సన్నకార రైతులకు ప్రయోజనం

### ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడి

### జంగాలపల్లి గ్రామంలో గోకుల షెడ్ ప్రారంభం

**జి.కొండూరు మేజర్ న్యూస్:** మైలవరం నియోజకవర్గంలో 137 గోకులాల నిర్మాణానికి కాను రూ.2.87 కోట్లు మంజూరు చేసినట్లు స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరం మండలం జంగాలపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మాణం పూర్తయిన గోకులాన్నీ శాసనస భ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనస భ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం మిని గోకులం షెడ్లను మంజూరు చేస్తోందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రభుత్వం రాయితీపై గోకులం షెడ్లను నిర్మిస్తోందన్నారు. మినీ గోకు లం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత మైలవరం టైమ్స్ దినపత్రిక 2025 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైల వరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం క్రీడాకారులు బంగారు, వెండి పతకాలు సాధించడం అభినందనీయం



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు వివిధ పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించడం పట్ల స్టేడియం కమిటీ ఉపా ధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కీలారపు రంగ ప్రసాద్ అభినందనలు తెలిపారు. మైలవరంలో ఇటీవల జరిగిన ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం చెందిన క్రీడాకా రులు బంగారు, సిల్వర్ తో పాటు పలు పథకాలను సాధించారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన గుత్తికొండ లోహిత, నక్క వీర నాగ అను, జి సుభాషిని, పి అనంత సత్య దుర్గ, పెద్ది ప్రభు కిరణ్, బోలెమ్ అభి షేక్, తేటకల నరేంద్ర, మరో ఆరుగురు విద్యార్థులు పతకాలు సాధించిన వారిలో ఉన్నారు. మచిలీపట్నంలో జరిగిన చదరంగం జిల్లా స్థాయి పోటీల్లో సిహెచ్ జయప్రకాష్, బి ప్రవల్లిక, ఎ మణిశంకర్, ఎం భాను, జి రామ్ చరణ్ వివిధ క్యాటగిరీల్లో బంగారు, వెండి పథకాలు సాధించారు. చైర్మన్, సంయుక్త కార్యదర్శి శనివారం గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడాకా రులను అభినందించారు. స్టేడియం మేనేజర్ సత్యనారాయణ, కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణిలను అభినందిస్తున్న టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమి తి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల కబడ్డీ పోటీల్లో భాగంగా తలగడదీవి – అవనిగడ్డ బాలికల కబడ్డీ ఫైనల్ మ్యాచ్ క్రీడాకారిణిలను అభినందిస్తున్న టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా అధి కార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మేడికొండ విజయ్.

# గాంధీక్షేత్రంలో సంక్రాంతి సంబరాలు






**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరితంగా సాగాయి. స్థానిక గాంధీ క్షేత్రంలో శనివారం ఉదయం సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంప్రదాయ కబడ్డీ పోటీలను యువ నాయకుడు గ్రామీణ యువజన వికాస్ సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యక్తిత్వ, మానసిక వికాసానికి గ్రామీణ యువజన వికాస సమితి కృషి చేస్తోందన్నారు. సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులకు ఉత్సాహం, ఉల్లాసం కలిగించేందుకు కబడ్డీ, సంప్రదాయ నృత్య పోటీలు, పాటల పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో క్రీడా రంగ అభివృద్ధికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విశేష కృషి చేయటంతో పాటు, క్రీడాకారులకు విస్తృత ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. దివిసీమ పీఈటీలు, క్రీడాకారులు అంటేనే రాష్ట్రంలో మంచి గుర్తింపు, సముచిత ప్రాధాన్యత ఉన్నాయన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభతో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆరు మండలా ల్లోని 16 పాఠశాలల నుంచి తరలి వచ్చిన బాల బాలికల కబడ్డీ క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు. కబడ్డీ పోటీలు పోటాపోటీగా, ఉత్కంఠ భరితంగా జరిగాయి. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, నియోజ కవర్గ సీనియర్ నాయకులు గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, వ్యాపారవేత్త అన్నపరెడ్డి వెంకటస్వామి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రి వెంకటేశ్వరరావు, కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు తదిత రులు పాల్గొనగా క్రీడా పోటీలను గ్రామీణ యువజన వికాస సమితి సభ్యులు యర్రంశెట్టి సుబ్బారావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్లు పర్యవేక్షించారు.

## పీఎంఏవై ఎన్టీఆర్ నగర్స్ అని ఇచ్చిన జీఓ వెంటనే రద్దు చేయాలి



**జగ్గయ్యపేట, జనవరి 11, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాలు అని పథకాలు ప్రవేశపెట్టి ఆ నవరత్నాల్లో ఒక రత్నం గా పేదలందరికీ పక్కా ఇల్లు అని వాగ్దానాన్ని ప్రవేశపెట్టి సుమారుగా 17వేల కాలనీ తయారు చేసి 30 లక్షల ఇళ్ల పట్టాలని పంపిణీకి ఫేస్ వైజ్ గా ఇచ్చారు దీనిలో భాగంగా ఇల్లు కట్టించడమే కాకుండా ఇల్లు కావలసిన మౌలిక సదుపాయాలు ఆయన అందించారన్నారు. కూటమి ప్రభుత్వం వారు సెంటు స్థలంలో ఇల్లు సమాధికి కూడా సరిపోదు అని ఆరోజు అవహేళన చేసి ఈరోజు జగనన్న ఇచ్చిన జగనన్న కాలనీల పేరు మార్చడం చాలా అవమా నకరం అని అన్నారు. జగనన్న కాలనీలు కట్టించడమే కాదు కాలనీలో పాటు ఊరుని నిర్మించారన్నారు. జగనన్న కాలనీలుగా ఉన్న పేర్లను ఈరోజు కూట మి ప్రభుత్వం వారు జీర్ణించుకోలేక పి ఎం ఏ వై ఎన్టీఆర్ నగర్స్ అని జీవో తీసుకురాటం చాలా దారుణం, అవమానం అని అన్నారు. మన ఇల్లు మన గౌరవం అన్న ఆత్మగౌరవంతో జగన్ పేదవారికి ఇల్లు కట్టించాలని సంకల్పం తో పేదలకు ఇల్లు పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఎవరో కన్నా బిడ్డకు మీరు పేరు పెట్టడం కరెక్ట్ కాదన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన జిఒ కాపీని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో సంక్రాంతి భోగిమంటల్లో తగలబెడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపుడి గాంధీ, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, వైస్ చైర్మన్ పటాన్ ఫిరోజ్ ఖాన్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శీను, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, గుంజా హుస్సేన్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నె అప్పారావు, వేముల విజయ్, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, గొట్టిపాల సురేష్, పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సోడిశెట్టి బాలాజీరావుపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన బీజేపీ ఎస్సీ నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ సోడిశెట్టి బాలాజీరావుపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా మండల ఎస్సీ నాయకులు, ఈనెల 4న భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జరిగిన కృష్ణాజిల్లా అధ్యక్షుని అభిప్రాయ సేకరణలో జరిగిన సమావేశంలో జరిగిన చిన్న సంఘటనని కారణంగా చూపుతూ భారతీయ జనతా పార్టీపై జరుగు తున్న దుష్ప్రచారాన్ని భారతీయ జనతా పార్టీ ఎస్సీ నాయకులు తీవ్రంగా ఖండించారు. భారతీయ జనతా పార్టీలో ఎస్సీలకు ఇస్తున్న ప్రాధాన్యతను వారు వివరించారు. కృష్ణాజిల్లా జనరల్ నియోజకవర్గమైన పెనమనూరులో అసెంబ్లీ కన్వీనర్గా ఎస్సీ వర్గానికి చెందిన ఏ కుల విజయేందర్ని కన్వీనర్గా నియమించటాన్ని ఉదాహరణగా చూపుతూ దేశంలో ఎక్కువమంది ఎస్సీలు ఎంపీలు ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఒక ఆదివాసి మహిళను రాష్ట్రపతి నీ చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఒక ఎస్సీ ని రాష్ట్రపతిగా చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని కృష్ణా జిల్లాలో మొన్న జరిగిన సభ్యత్వ నమోదులో ఎస్సీ వర్గాలు భారతీయ జనతా పార్టీలో పెద్ద ఎత్తున సభ్యత్వ స్వీకరణలో భాగమటాన్ని జీర్ణించుకోలేని కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని భారతీయ జనతా పార్టీ ఎస్సీ నాయకులు తీవ్రంగా ఖండించారు అదేవిధంగా నియోజకవర్గ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ రావుతో వారికున్న సన్నిహిత్యాన్ని గుర్తు చేస్తూ వారికి ఎలాంటి అవమానాన్ని ఎస్సీ నాయకులు చేయలేదని కొన్ని యూట్యూబ్ ఛానల్ లో కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తమని పార్టీలో జరిగిన చిన్న అంతర్గత సంఘటనను పార్టీ పెద్దలు సర్దుబాటు చేశారని భారతీయ జనతా పార్టీలో అన్ని వర్గాలు కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి భారతీయ జనతా పార్టీ సమైక్యతకు అందరం కలిసి పని చేస్తామని ఇలాంటి దుష్ప్రచారాలు భారతీయ జనతా పార్టీ నుండి దళితులను దూరం చేయలేవని వారు ముక్తకంఠంతో జరిగిన దుష్ప్రచారాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాత్రగడ్డ రాజశేఖర్ ఎస్సీ మోర్చా కృష్ణా జిల్లా అధ్యక్షులు దొండపాటి శివాజీ పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఏ కుల విజయేందర్ నందివాడ మండల అధ్యక్షులు రాంప్రసాద్,మొవ్వ మండల అధ్యక్షులు మదిరి కిరణ్ బాబు,, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శులు పుప్పాల రామాంజనేయులు రాము, తుంగల మురళి,, ఎస్సీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సోడిశెట్టి బాలాజీ రావుపై భారతీయ జనతా పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ముక్తకంఠంతో ఖండించారు.

# రాణిగారితోటలో ఘనంగా వడ్డే ఓబన్న 218వ జయంతి





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** వడ్డే ఓబన్న 218వ జయంతి కార్యక్రమం శనివారం విజయవాడ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రాణి గారి తోట సంఘం ఆఫీస్ వద్ద ఘనంగా నిర్వహించారు. వడ్డెర సంఘం,అధ్యక్ష కార్యదర్శులు కొమ్మెర శ్రీను రాంబాబు మాట్లాడుతూ వడ్డే ఓబన్న అమరవీరుడు అని తెల్ల దొరలను ఆ రోజుల్లో నరసింహారెడ్డి సహచరుడిగా ఆయనతో సమానంగా తిరగడం జరిగిందని, తెల్లదొరలు మన దేశాన్ని ఏలినప్పుడు వారి గుండెల్లో అల్లూరు సీతారామరాజు లాగే వడ్డే ఓబన్న కూడా ఆయన తెలివితేటలతో జనాలను సైనికుల్లాగా తయారు చేసి నరసింహారెడ్డి, వడ్డే ఓబన్న తెల్లదొరల తరిమి కొట్టి మన దేశానికి ఎంతో మేలు చేశారన్నారు. అలాంటి మహనీయుని ఈరోజు ఆయన గురించి, తెలుసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉన్నదన్నారు. వేముల దుర్గారావు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని జీవో ఇచ్చి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్, బీజేపీకి కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 5ను విడుదల చేసిన ముఖ్యంగా బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వడ్డెరులంతా కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, అలాగే రాబోయే కాలంలో వడ్డెరను ఎస్టీ జాబితాలో చేర్చాలని మైనింగ్లో వడ్డెర్లకు 20 శాతం ఇవ్వాలని, విద్యావంతులకు స్కాలర్ షిప్ల ప్రోత్సహించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటె పులి పిచ్చయ్య, వేముల ఎల్లయ్య, దేవల శ్రీను, బత్తుల సాంబయ్య, దుర్గారావు, బత్తుల కాళీ, చల్ల కొండ, బత్తుల వీర్రాజు, బెల్లంకొండ వెంకటేశ్వరరావు. వేముల కాళీ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో..



**జగ్గయ్యపేట, జనవరి 11, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా నియోజకవర్గ వడ్డెర సామాజిక వర్గ నేతలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు, వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో ఒక ఘననీయమైన పాత్రను పోషించిన ముఖ్యమైన వ్యక్తి, ఆయన స్వరాజ్యం కోసం చేసిన కృషి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన ఉద్యమం యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపుడి గాంధీ, వైస్ చైర్మన్ పటాన్ ఫిరోజ్ ఖాన్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు డేరంగుల శీను, గుంజా హుస్సేన్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నె అప్పారావు, వేముల విజయ్, బాబు, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, గొట్టిపాల సురేష్, కార్యకర్తలు, వివిధ గ్రామస్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### మచిలీపట్నం కలెక్టరేట్ లో..

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరంలోని కలెక్టరేట్లో స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలు ఆ శాఖ ఇంచార్జ్ అధికారి ఫణి ధూర్జటి ఇతర అధికారులతో కలిసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ, రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా 1845లో వడ్డే ఓబన్న నేతృత్వంలో ఉద్యమం కొనసాగిందని, ఈ ఉద్యమంలో వడ్డే ఓబన్న కీలక పాత్ర పోషించారన్నారు. తొలి నుండి వడ్డే ఓబన్న పేద రైతుల,గ్రామస్తుల హక్కులను కాపాడడానికి వారికి న్యాయం చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్రను పోషించి స్వరాజ్యం కోసం చేసిన కృషి చేసిన వ్యక్తిగా, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన ఉద్యమ పోరాటం అందరూ గర్వించదగిన విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, వడ్డెర సంఘ నాయకులు బత్తుల రామకృష్ణ, వేముల దుర్గారావు, కొంచెపు రాజేష్, శివరాత్రి నాగరాజు, బత్తుల దుర్గారావు, బోసు దుర్గారావు, గుంజ దుర్గారావు, బత్తుల వాణి, బత్తుల లక్ష్మి, బత్తుల అనురాధ, చల్లా జోషి, కుంచెపు రాజు, తురాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** భారతదేశానికి స్వాతంత్ర్య సముపార్జనలో దివంగత నేత వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, దివంగత నేత వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా, విగ్రహావిష్కరణ కార్యక్రమం మైలవరంలో శనివారం కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వడ్డే ఓబన్న నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేశారు. వడ్డెర ఓబన్న జీవిత చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మహోన్నత నేత వడ్డే ఓబన్న విగ్రహాన్ని మైలవరంలో నెలకొల్పటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వడ్డే ఓబన్న ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు.వడ్డెర రాజుల సంఘం తరపున సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంకా లితిష్ విగ్రహం ఏర్పాటు చేసే విషయంలో ప్రత్యేక చొరవ చూపారని కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేసిందని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న వారసులు, ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్వీఎన్ నివృత్తరావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు పాల్గొన్నారు.



## వడ్డె ఓబన్న పోరాటం.. భావితరాలకు స్ఫూర్తి మార్గం

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు స్ఫూర్తి మార్గమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, ప్రజా ప్రయోజనాల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓబన్న పోరాటానికి సముచిత గుర్తింపునిచ్చి, ఆయన స్ఫూర్తిని ముందుతరాలకు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్థుల హక్కులు కాపాడేందుకు, వారికి న్యాయం చేసేందుకు బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఓబన్న త్యాగాలను, సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తుంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని.. ఆయన అందించిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, రాష్ట్రం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఇన్ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో..



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద వడ్డే ఓబన్నకు ఘన నివాళులర్పించారు. శనివారం ఉదయం అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

### కంచికచర్ల ఇందిరా కాలనీలో ..



**కంచికచర్ల జనవరి 11 మేజర్ న్యూస్ :** భారతదేశం తొలితరం స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలు కంచిక చర్ల ఇందిరా కాలనీలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిర కాలనీలోని వడ్డే ఓబన్న విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా వడ్డెర కుల చిరకాల పోరాటం,కోరిక అయినటువంటి ఎస్టీ రిజర్వేషన్ డిమాండ్ ను ఎన్డీఏ కూటమి, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా వడ్డెరలను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర సీఎం డిప్యూటీ సీఎం లైన చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఓర్సు నరసింహారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఒంటి పులి ప్రసాద్,మాజీ వార్డ్ మెంబర్ వల్లపు శ్రీనివాసరావు, చింతల చంద్రకళ,ఉప్పతల అప్పారావు,ఓర్సు రాజేష్,వేముల గురవయ్య,ఒంటి పులి బాబు, ఉప్పతల నరసింహారావు, పదిర్ల శివాజీ,చింతల జమలయ్య,అచ్చి గోపి తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గం లోని వడ్డెర్లకు వడ్డే ఓబన్న జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## మోదుమూడిలో 27వ తిరుప్పావై



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోదు మూడి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శనివారం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 27వ రోజు పాశు రం కోడరై వైభవంగా నిర్వహించారు అవనిగడ్డ మండల బిజెపి అధ్యక్షురాలు బి విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి విశేషం గా అలంకరించి 108 గిన్నెలు (గంగాళాలు) లో పొంగలి నైవేద్యం సమ ర్పించి భక్తులకు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో బి మురళీకృష్ణ ఎస్ ఎస్ ఎఫ్ ఎస్ సుబ్బారావు లక్ష్మి సుజాత శ్రీ దుర్గా లతోపాటు వెంకటేశ్వర స్వామి మాల ధరించిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడు దేశభక్తి గేయాల పోటీలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామీణ విభజన వికాస సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా గాంధీ క్షేత్రంలో ఆదివారము ఉదయము 9 గంటలకు దేశభక్తి గేయాల పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు వయో పరిమితి తో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని కేవలం దేశభక్తి గీతాలుతోపాటు అశ్లీలతలేని సినిమా పాటలు కూడా పాడేందుకు అవకాశం ఉందన్నారు.మొదటి బహుమతిగా రూ.3 వేలు, రెండవ బహుమతిగా 2 వేలు,మూడవ బహుమతిగా 15వందలు, నాలుగవ బహుమతిగా వెయ్యి రూపాయలు బహుమతిగా అందజేయడం జరుగుతుందన్నారు.విజేతలను గ్రామీణ యువజన వికాస సమితి కమిటీ వారు న్యాయ నిర్ణేతలను ఎంపిక చేస్తారన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొని న బహుమతి ప్రధానం చేస్తారని వివరించారు. వివరాలకు 9949417719 నెంబర్ ను ప్రదించాలి అన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువనేత గౌతమ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆధ్యా త్మిక కార్యక్రమా లలో యువనేత వైసిపి అభిమాని బడే గౌతం పాలు పంచుకు న్నారు మండల పరి ధిలోని వేకనూరు శివాలయంలో శనివారం మాల ధరించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో గౌతమ్ పాల్గొన్నారు తుర్లపాటి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో 25 మంది భక్తులకు ఇరుముడులు కట్టి శబరిమలైకు సాగనం పగా మాల ధరించిన భక్తులకు గౌతం పూలమాలలు వేసి వారికి నమస్క రించి వారి ఆశీర్వాదాలు తీసుకొని శబరిమలకు సాగనంపారు ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలో చిన్నారులు కీర్తన, హేతిక, గీతిక



**నందిగామ, జనవరి 11, మేజర్ న్యూస్:** తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ వేడుకలను పట్టణంలోని కాకతీయ సి బి ఎస్‌లో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో విద్యార్థులు కీర్తన, హేతిక, గీతిక ఆకర్షణగా నిలిచారు. ఈ విద్యార్థులు పండగ విశిష్టత పై మాట్లాడుతూ మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసా గుతుంది. సంక్రాంతి అంటే రైతుల పండుగ అని పిలుస్తారు. ఎందుకంటే అప్పుడే చేతికి వచ్చిన పంటలతో ఊరు వాడ రైతులంతా అంతా కలిసి మూడు రోజులా పాటు సంక్రాంతి పండుగను నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య, పాఠశాల ప్రిన్సిపల్ కాపా రవీంద్రనాథ్, డైరెక్టర్ కాపా కార్తీక్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు వారి ఆశీస్సులను తెలిపారు.

...

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజవర్గంలోని పలు ప్రాంతాల్లో చెందిన 13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్య క్రమం జరిగింది. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ చేతులు మీదుగా 13 మంది లబ్ధిదారులకు రూ.12,88,158 సహాయం చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్ప టివరకూ 95 మంది లబ్ధిదారులకు రూ.74,01,925 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కొడాలికి చెందిన ఈడే శ్రీనివాసరావుకు రూ.73,727, తుంగల వారిపాలెంకు చెందిన గంగు పవన తేజకు రూ.31,084, నాగాయతిప్పకు చెందిన దగాని అంజలీ దేవికి రూ.60,662, పాత ఉపకాలికి చెందిన లంకే పోతురాజుకు రూ.44,973, వెంకటాపురం గ్రా మానికి చెందిన అబ్బూరి గోవిందరాజులుకు రూ.28,941, లక్ష్మీపురం గ్రామానికి చెందిన అట్లూరి సాంబశివరావుకు రూ.41,614, కోడూరుకు చెందిన మద్దాల వెంకటేశ్వర మ్మకు రూ.30,028లు, చల్లపల్లికి చెందిన నాదెళ్ల కుసుమ కుమారికి రూ.52,658లు, భా వదేవరపల్లికి చెందిన మలిశెట్టి కనకదుర్గకు రూ.23,920, మంగళాపురం గ్రామానికి చెందిన గంజాల రాధికకు రూ.23,400, చిట్టూర్పుకు చెందిన పరుచూరి మంగమ్మకు రూ.5,90,660, బండి మరియమ్మకు రూ.1,60,180, పులిగ డ్డకు చెందిన పోలాబత్తిన ఉదయకిరణుకు రూ.1,26,311 ఆర్థిక సహాయం చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పలువురు కోట నాయకులు పాల్గొన్నారు.



## శ్రీవివేకానంద, విజయక్రాంతి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల, విజయ జూనియర్ కళాశాలల్లో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలా జరిగాయి. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వ హించి సంక్రాంతి విశిష్టతను చాటిచెప్పారు. పూజా కార్యక్రమాలు, భోగి మంటలు, కోడిపందాలు, ఎడ్లబండ్ల ప్రదర్శన, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులు సంప్ర దాయ వస్త్రధారణలతో అలరించారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకు మారి, సీఐ కె.ఈశ్వరరావు, మాజీ ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు, కరస్పాం డెంట్ యార్లగడ్డ శివప్రసాద్ దంపతులు, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్బాబు దంపతులు, ప్రిన్సిపాల్ రహీం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఆటలపోటీలు, ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. దేసు వెంకట జయలక్ష్మి, దేసు మాధురి, కూరపాటి సీతలు ముగ్గుల పోటీలో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పారిశ్రామికవేత్త గుత్తికొండ కోటేశ్వర రావు.. విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. కాంత్రి జూనియర్, డిగ్రీ కళా శాలలో సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ దుట్టా శివరామప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని సంక్రాంతి విశిష్టతను తెలియచేశారు. గోదాదేవి కళ్యాణాన్ని డిగ్రీ విద్యార్థినిలు ప్రదర్శించారు. ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు, పొట్టేళ్ల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సోది చెప్పటం కార్యక్రమం ఆకర్షణగా నిలిచింది. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు.

## లక్ష్మీపురంలో మినీ గోకులాలు ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధి లోని చింతలమడ, నూకలవారిపాలెం గ్రామాల్లో శనివారం మినీ గోకులాలను ఎంపీపీ కోట విజయ రాధిక ప్రారంభించారు. పాడి రైతులకు ఎంతోమేలు జరిగేలా మినీ గోకులాల నిర్మాణం జరిగిందనీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 12500 మినీ గోకులాల నిర్మాణం జరిగినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ సభ్యుడు మాలెంపాటి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ దాసరి సురేష్, జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, సూదాని నందగోపాల్, నీటిసంఘం అధ్యక్షుడు నూకల నరేష్, ఈవో పివి. మాధవేంద్రరావు, ఏపీవో రాజ్కుమార్, టీఏ సుజాత, ఎస్ఏ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ప్రయోజనం



**గుడివాడ, మేజర్ న్యూస్:** రైతాంగ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే మినీ గోకులాల ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గుడివాడ మండలం లింగవరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న మినీ గోకులం షెడ్డులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం స్థానిక రైతులతో కలిసి గోకులం షెడ్డులో ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా లింగవరం, చిన్న లింగాల గ్రామస్తులు ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి, కేంద్ర ప్రభుత్వం సహకారంతో గత ఐదేళ్లుగా స్తంభించిన అభివృద్ధి పనులు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రారంభం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ మండలంలో 51, నందివాడ మండలంలో 15 మొత్తం రూ.1.50 కోట్లతో 66 గోకులం షెడ్డులు మంజూరు కాగా వాటిలో 99% పైగా గోకులం షెడ్డుల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, అత్యధిక నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన మినీ గోకులం షెడ్డుల నిర్మాణానికి రైతులు కేవలం 10% భాగస్వామ్యం ఉంటే మిగిలిన 90% ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బిజెపి ఇంచార్జ్ దావులూరు సురేంద్రబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, టీడీపీ నాయకులు చిరంజీవి రెడ్డి, మందపాటి గోపాలస్వామి, గాదిరెడ్డి చిన్నబాబు, గాదిరెడ్డి మనోహర్, తోట మురళి, మలిరెడ్డి స్వామి బాబు, నర్సారెడ్డి, మార్క్ రాజ్, కాటూరి ఏసు పాదం, చొప్పర రవికుమార్, రామ్మోహన్, ఎండీఓ విష్ణు ప్రసాద్, ఏపీఓ దేవానంద్ రాజ్, ఉపాధి పథకం సిబ్బంది, పంచాయతీ, సచివాలయం ఉద్యోగులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శనివారం సంక్రాతి సంబరాలు అంబరాన్ని అంటినట్లుగా జరిగి నాయి. రేపటి నుండి సంక్రాతి సెలవులు కావడంతో ఈరోజు ముగ్గుల పోటీ జరిగింది. ఈ పోటీకి ముందు పాఠశాల చైర్మన్ కొల్లి నాగేశ్వరావు భోగి మంటలు వెలిగించి చిన్నా రులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లితండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరిలో న్యాయనిర్నేతలు స్వాతి రెడ్డి, కవిత లు ముగ్గులపోటీలో విజేతలను ప్రకటించారు. వారిని పాఠశాల చైర్మన్ నాయయనిర్నెత లకు జ్ఞాపిక లు అందచేశారు.

# అమ్రిత సాయిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు








**కంచికచర్ల జనవరి 11 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామ మోహనరావు శనివారం తెలియ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సంక్రాంతి కి ప్రతి ఇల్లు ధన, ధాన్యాలతో, భోగ భాగ్యాలతో కళ కళ లాడుతూ ఉంటుందని తెలియ చేశారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శశిధర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే అందరికి గుర్తుకు వచ్చేది రంగ వల్లులు, గాలి పటాలు, గంగిరెద్దుల వారు, హరి దాసులు అని, ప్రతి ఇంటిని, పశువులను అలంకరించటం జరుగుతుందని తెలిపారు. ఈ తరం విద్యార్ధులు పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. ఈ పోటీ ప్రపంచం లో మంచి ప్రణాళికతో కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యం లో కళాశాల విద్యార్థినులకు రంగ వల్లుల పోటీలు, విద్యార్ధులకు గాలి పటాల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన వారికి కళాశాల యాజమాన్యం తరుపున ప్రశంసా పత్రాలు, మొమెంటోలు, బహుమతులు అందచేశారు. కళాశాల లో ఏర్పాటు చేసిన కోలాటం, రంగవల్లులు, బొమ్మల కొలువు, గంగిరెద్దుల డు డు బసవన్న వారితో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా జరిగింది. కళాశాల విద్యార్ధులు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ముగ్గుల పోటీలో ప్రధమ బహుమతి బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న టి. సాయి చందన, యు.స్వాతి లు, గాలి పటాల పోటీల్లో ప్రధమ బహుమతి బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న జి.పవన్, మోహన్ లు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

# పాడిపరిశ్రమల బలోపేతమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**గన్నవరం (ఉంగుటూరు), జనవరి 11, మేజర్ న్యూస్ :** పాడిపరిశ్రమల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మినీగోకులాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో శనివారం బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో నిర్మించిన మూడు షెడ్లను, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో నిర్మించిన ఒక షెడ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 -19 మధ్య కాలంలో తెలుదేశం ప్రభుత్వం మినీ గోకులాలను ప్రారంభించిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టిపెట్టి... మినీ గోకులాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పశుపోషకులకు 90 శాతం, జీవాలు, కోళ్ల పెంపకం దారులకు 70 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. దింతో పాడి పరిశ్రమకు మళ్ళీ జీవం వస్తుందని యార్లగడ్డ వెంకట్రావ్ వెల్లడించారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు క్షీరసాగర విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి కాకాని వెంకట రత్నం కృష్ణాజిల్లా వాసి కావడం గర్వకారణం అన్నారు. ఆయన హయంలోనే పాలకేంద్రాలు ఏర్పాటయ్యాయని, కృష్ణామిల్క్ యూనియన్ అవిర్భవించిదని యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల యమ్.పి.డి.ఓ సత్యకుమార్, పి.ఆర్ ఎ.ఈ శ్రీనివాసరావు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది ఎపిఓ వెన్నెల, ఈ.సి. నాగరాజు, టి.ఎ వినయ్, ఎఫ్.ఎ రవి, బాపులపాడు మండల ఎమ్.పి.డి.ఓ జోగేశ్వరరావు, ఎపిఓ అశోక్ కుమార్, పి.ఆర్.ఎఈ డి.జయరాజు, ఈసి నాగరాజు, టి.ఎ జగదీష్.... నాయకులు చిరుమామిళ్ళ సూర్య నారాయణ ప్రసాద్ (సూర్యం), దయాల రాజేశ్వరరావు, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, అట్లూరి రామ్ కిరణ్, సూరెడ్డి బెనర్జీ, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మేడేపల్లి రమ, మోదుగుమూడి సత్యనారాయణ, వేగిరెడ్డి పాపారావు, పుట్టా సురేష్, తాతినేని సృజన్ బాబు, నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు, కుందేటి చంద్రశేఖర్, బోడపాటి రవికుమార్, చలసాని శ్రీనివాసరావు, కలపాల సూర్యనారాయణ, మొవ్వ వెంకటేశ్వరరావు, మాదాల శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రాజేష్, నక్కా ప్రసాద్, మొవ్వ వేణుగోపాల్, కొండపల్లి వెంకటేశ్వరరావు, యనమదల శ్రీనివాసరావు, కొల్లూరి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార ఉత్పత్తుల్లో కచ్చితమైన ప్రమాణాలు పాటించాల్సిందే



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆహార ఉత్పత్తుల ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిందేనని.. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఉత్పత్తులు అత్యంత నాణ్యంగా ఉండేలా చూసుకోవాల్సిందేనన్నారు. పండగ వేళ ఆహార భద్రత అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. తనిఖీల్లో సేకరించిన నమూనాల్లో ఏమైనా కల్తీగానీ, నాణ్యతాలోపంగానీ ఉంటే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం - 2006 పటిష్ట అమలుకు వివిధ శాఖల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందన్నారు. ఆహార భద్రత కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు.. శనివారం విజయవాడలోని వివిధ స్వీట్‌షాపులు, బేకరీల్లో తనిఖీలు నిర్వహించినట్లు జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి నమూనాలు సేకరించామని, వీటిని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆహార భద్రత, ప్రమాణాల చట్టం - 2006లోని సెక్షన్-32 మేరకు వివిధ ఉత్పత్తులకు సంబంధించి కొల్లిస్ ఎంటర్‌ప్రైజెస్ (ఆటోనగర్), శ్రీ విజయ ట్రేడర్స్ స్వగృహ ఫుడ్స్ ( పున్నమ్మతోట), నవరంగ్ బేకరీ (గవర్నర్‌పేట), కాజూ హౌస్ (ఆటోనగర్), శ్రీ సాయిబాబా ఘీ స్వీట్స్ అండ్ హోమ్ ఫుడ్స్ (ఆటోనగర్)లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ తనిఖీలు ఇకపైనా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# సిటీ ఆర్మడ్ రిజర్వు పోలీస్ గ్రౌండ్‌లో సంక్రాంతి పండుగ సంబరాలు







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** శనివారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి సిటీ ఆర్మడ్ రిజర్వు పోలీస్ గ్రౌండ్‌లో సంక్రాంతి పండుగ సంబరాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ పేరేడ్ మైదానంలో బోగిమంటలు, గంగిరెద్దులు, ముత్యాల గొబ్బెమ్మలు, ముగ్గుల రంగవల్లులతో గ్రామం లాగా తయారై కర్రసాము, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ.... ఈరోజు పోలీస్ మైదానాన్ని చూస్తే సంక్రాంతి సంబరాలకు ఒక గ్రామానికి వచ్చినట్లు అనిపిస్తుందని ఎటు చూసినా బోగి మంటలు, గంగిరెద్దులు, ముత్యాల గొబ్బెమ్మలు, ముగ్గుల రంగవల్లులు, సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతి ఒక్కరు భేదాభిప్రాయం లేకుండా మనం బాగుండాలి, మనతో పాటు అందరూ బాగుండాలనే సూక్తితో కల్మషం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా జీవనాన్ని గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఈ రోజు ఈ విధంగా మీ అందరితో కలిసి గడపడం చాలా సంతోషంగా వుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలను తెలియజేసారు. ఈ క్రమంలో ట్రాఫిక్ లో హెల్మెట్ వాడకంపై నగరంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రజల్లో హెల్మెట్ పై అవగాహన బాగా పెరిగింది. మీడియా కదనాలు కూడా ప్రజల్లో బాగా చైతన్యం తీసుకొచ్చాయి. బెంజ్ సర్కిల్ వద్ద డ్రోన్ ఏ.ఐ.టూల్ ను ఉపయోగించి 17 నిమిషాల పాటు పరిశీలించగా మొత్తం 1193 మోటార్ వాహనాలు బెంజ్ సర్కిల్ మీదుగా ప్రయాణించగా వాటిల్లో హెల్మెట్ పెట్టుకొని 1004 మంది ప్రయాణించారు. యావరేజ్ గా 84.2 శాతం మంది హెల్మెట్ పై అవగాహన కలిగి హెల్మెట్ ధరించి ప్రయాణించడం జరిగింది. నిన్న కేవలం హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించారు. సంక్రాంతి పండుగనుంచి అయినా అందరూ పూర్తిగా హెల్మెట్ వాడాలని కోరుకుంటున్నాను. ప్రమాదంలో మరణాల సంఖ్య తగ్గించాలనేది మా లక్ష్యం. మీ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకొని నిబంధనలో పాటించండి. డ్రోన్ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను క్రమబద్దీకరణ చేస్తున్నాము. పోలీస్ సిబ్బంది అందరికీ హెల్మెట్ వాడాలని తెలియజేశాం. ఎవరైనా వాడకపోతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మీడియా వారు కూడా బాధ్యత హెల్మెట్లు వాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సందర్భంగానే మీడియా ప్రదినిధులకు హెల్మెట్ లను ఇవ్వడం జరిగింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్ ను క్రమబద్దీకరణ చేస్తున్నాము పండుగ పేరుతో బెట్టింగులు కోడిపందాలు ఆడకండి. ఇటీవల చాలా కోడిపందాల బరులను పూర్తిగా తొలగించడం జరిగింది.

సంక్రాంతిని సరదాగా జరుపుకోండి, బెట్టింగులు కోడిపందాలు ఆడకుండా సాంప్రదాయ క్రీడలను ఆడుతూ ఆహ్లాదంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందించండి అని తెలియజేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతోపాటు, డి.సి.పి.లు గౌతమీ షాలి, తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణ మూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ట్రైనీ ఐ.పి.ఎస్.మనిషా, ఏ.డి.సి.పి.లు ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్, ఎం.రాజరావు, కె.కోటేశ్వర రావు, ఎ.ఆర్. ఎ.సి.పి డి.ప్రసాద రావు, ఏ.సి.పి.లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పశు సంపద అభివృద్ధికి గోకులం షెడ్లు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో పశు సంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పశువులు కలిగిన లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మచిలీపట్నం మండలం అరిసెపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్డును మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున పశుసంపదను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోకులం షెడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. 6 పశువులు కలిగిన లబ్ధిదారునికి మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి రూ. 2.3 లక్షలు, 4 పశువుల షెడ్డు నిర్మాణానికి రూ.1.85 లక్షలు, 2 పశువుల షెడ్డు నిర్మాణానికి రూ. 1.15 లక్షలు, అదేవిధంగా 50 గొర్రెలు కలిగిన లబ్ధిదారులకు రూ. 2.30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మినీ గోకులం నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 25 మండలాల్లో దాదాపు 1,0081 మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. వీటిలో ప్రస్తుతం 412 షెడ్ల నిర్మాణం పూర్తయ్యాయని, మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామని తెలియజేస్తూ దీని కోసం మొత్తం రూ. 97.32 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. మచిలీపట్నం మండలంలో ప్రస్తుతం 44 మినీ గోకులాలు మంజూరు కాగా, వాటి నిర్మాణానికి రూ.95 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. గతంలో సంపద సృష్టి కార్యక్రమాలు ఏవీ జరగలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ దిశగా అడుగులు వేస్తోందని, ఆ విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా పశుసంపదను అభివృద్ధి చేయాలని ఈ గోకులం షెడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ప్రజల లబ్ధికోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఎన్ఆర్ఈజీఎస్ నిధులను దారి మళ్లించి దుర్వినియోగం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దాదాపు రూ. 6 వేల కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 33 వేల కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, సంక్రాంతి నాటికి వీటిని పూర్తిచేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గుంతలు లేని రహదారులుగా రాష్ట్రాన్ని తయారు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని, దీని ద్వారా సంక్రాంతి పండుగ కోసం ఇతర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చే ప్రజలకు స్వాగతం పలుకుతున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే ఉందని, ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలందరూ సంతోషంగా పండగ చేసుకోవడానికి సిద్ధమవుతున్నారనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బండి రామకృష్ణ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కుంచె నాని, తలారి సోమశేఖర్, డ్వామా పీడీ కేవీ శివప్రసాద్, యం డి ఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ రెయిన్‌బోలో స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**గుడివాడ, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గుడివాడ వికాస్ రెయిన్బో స్కూల్లో సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల రంగవల్లులు, సంక్రాంతి పాటలు పాడి భోగి మంటలు గంగిరెద్దుల సన్నాయి మేళాలు, కోడిపందాలు, ముత్యాల ముగ్గులు, గొబ్బిళ్ళు, చిన్నారుల సాంప్రదాయ వస్త్రధారణ మధ్య సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇంకా పలు రకాల అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదనే సదుద్దేశంతో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ శాయన సుశీల రావు ఎంతో అభినందనీయులని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శాయన వీర వీరభద్రయ్య -వీర రాఘవమ్మ సేవా సమితి ద్వారా శనివారం ఇరువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక్కొక్క విద్యార్థికి 5 వేల రూపాయలు చొప్పున 10 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని లంకి శెట్టి బాలాజీ ఆయన సతీమణి వనజ చేతుల మీదుగా కాకినాడలో పాలిటెక్నిక్ చదువుతున్న దీపిక అలాగే జుజ్జువరం ఉషోదయ కాన్వెంట్లో చదువుతున్న శాలిని కి అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించాలనే తలంపును సుశీలరావు కుటుంబం గతం నుంచి ఆచరిస్తుందన్నారు. చదువు మీద మక్కువతో శాయన సుశీలరావు తండ్రి వీరభద్రయ్య తన పిల్లలను పట్టభద్రులను చేయడంతో పాటు ఇతర పిల్లలకు సాయం చేసే గుణాన్ని అనడే అలవర్చుకున్నారన్నారు. దానిని వారసత్వంగా తీసుకున్న సుశీలరావు అలాగే ఆయన కుమార్తె అమెరికాలో ఉంటున్న శాయన సంధ్య ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ప్రోత్సహ బహుమతులు గత కొన్నేళ్ళుగా కొనసాగిస్తున్నారన్నారు. క్రమం తప్పకుండా ప్రతి నెలా ఇరువురి విద్యార్థులకు తన తల్లిదండ్రుల పేరు మీద ప్రోత్సాహక బహుమతులు అందించటం శాయన సుశీలరావు కు పరిపాటిగా మారిందన్నారు. ఇలాంటి ప్రోత్సాహక బహుమతి పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మచిలీపట్నంకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా బాలాజీ ఆకాంక్షించారు. ట్రస్ట్ అధినేత రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ శాయన సుశీలరావు మాట్లాడుతూ ఎదుటి మనిషికి సాయం చేసే విధంగా మనిషి ఎదుగుదల ఉండాలన్నారు. ఆధ్యాత్మికంగా ఏ మతమైనా ఈ విధానాన్ని ప్రబోధిస్తుందన్నారు. తన తండ్రి ఆశయ సాధనం మేరకే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామన్నారు. ఈ విషయంలో అమెరికాలో ఉన్న తన కుమార్తె సాయన సంధ్య అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి సీనియర్ జర్నలిస్ట్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓలా ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు



**జగ్గయ్యపేట, జనవరి 11, మేజర్ న్యూస్ :** పట్టణంలో కోదాడ రోడ్డులో కాసం షాపింగ్ మాల్ ఎదురుగా రిటైర్డ్ ఏఎస్ఐ సాయి శంకర్ బాబు కుమారుడు మణికంఠ నూతనంగా ఏర్పాటు చేసిన ఓలా ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## స్టేడియం కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఆర్కే



**గుడివాడ, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బిజెపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ ఎన్టీఆర్ స్టేడియంలో పనిచేసే 25 మంది కార్మికులకు దుప్పట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా కార్యదర్శి అంగడాల సతీష్ చేతుల మీదుగా నిర్వహించారు. మన తెలుగు రాష్ట్రాల్లో అతి ముఖ్యమైన పండుగలు సంక్రాంతి ఒకటని తెలిపారు. మనతోపాటు పొరుగువారు కూడా పండుగ వేళ సంతోషంగా ఉండాలన్న ఆలోచనతో గత ఐదేళ్లుగా ఆర్కే వారియర్స్ ఆధ్వర్యంలో కార్మికులకు నూతన వస్త్రాలు అందజేసి మిఠాయిలు పంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోనం గోపిక చిన్న గానుగల రాజా తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు

## స్టడీ మెటీరియల్ పంపిణీ



**రెడ్డిగూడెం జనవరి 11, మేజర్ న్యూస్:** విజయం సాధించాలంటే కష్టపడటమే ముఖ్యం. చదువు విద్యార్థుల లక్ష్యానికి మొదటి అడుగు," అని ముప్పిడి నాగేశ్వర రెడ్డి అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు మద్దులపర్వ గ్రామంలో గల మోడల్ స్కూల్లో శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో చదువు ముఖ్యమని చదువు ద్వారా ఉన్నత వ్యక్తులుగా మారవచ్చని సమాజంలో గౌరవ మర్యాదలు వస్తాయని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని నాగేశ్వర రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, మధు, మాజీ సర్పంచ్ ఇశ్రాయేలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999